క్లుప్తంగా

ఆర్‌ఎస్‌ఎస్ 'దసరా ఉత్సవం'



పెద్దమంగళారంలో దసరా ఉత్సవంలో పాల్గొన్న స్వయం సేవకులు

మొయినాబాద్‌: ఆర్‌ఎస్‌ఎస్ శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఆదివారం మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని పెద్దమంగళారంలో దసరా ఉత్సవం నిర్వహించారు. ఆర్‌ఎస్‌ఎస్ సేవాభారతి ప్రాంత సంఘటన మంత్రి వాసు ముఖ్యఅతిథిగా పాల్గొని సామాజిక సమరత, భారతీయ కుటుంబ వ్యవస్థ, పర్యావరణం, సౌర నియమావళి, స్వదేశీ వస్తువుల వినియోగంపై సందేశం ఇచ్చారు. కార్యక్రమంలో చేనేత, జౌళిశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ తత్వానందచారి, స్వయం సేవకులు మోహన్, సత్యనారాయణ, మహేందర్, వర్షిత్, ఓంరెడ్డి, సాయితేజ, ప్రసాద్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తప్పుడు ప్రచారాలు నమ్మొద్దు



టీవీలో మన్‌కీబాత్ వీక్షిస్తున్న బీజేపీ నాయకులు

చేవెళ్ల: దేశ ప్రజలకు జీఎస్టీతో కలిగే లాభాలు గురించి ప్రధాన మంత్రి నరేంద్రమోదీ తెలియజేయాలని బీజేపీ మున్సిపల్ అధ్యక్షుడు అనంత్‌రెడ్డి తెలిపారు. మండల కేంద్రంలో ఆదివారం బీజేపీ నాయకులు మన్‌కీ బాత్ కార్యక్రమాన్ని టీవీ ద్వారా వీక్షించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దేశ ప్రజల కోసం తగ్గించిన జీఎస్టీతో కొనుగోలు శక్తి పెరుగుతుందన్నారు. దీనిపై ప్రతిపక్షాలు చేస్తున్న తప్పుడు ప్రచారాలను ప్రజలు నమ్మవద్దని సూచించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు డాక్టర్ వైభవ్‌రెడ్డి, మచ్చందర్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, పాండురంగారెడ్డి, కృష్ణ, శ్రీనివాస్‌రెడ్డి, శ్రీనివాస్, జయసింహ తదితరులు ఉన్నారు.

న్యాయవాదికి సన్మానం



సబియా సుల్తానాను సన్మానిస్తున్న నాయకులు

షాద్‌నగర్‌రూరల్: పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా ఎన్నికైన సీనియర్ న్యాయవాది సబియా సుల్తానాను ఆదివారం బీసీ సేన నాయకులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బీసీ సేన అధ్యక్షుడు కత్తి చంద్రశేఖర్, నాయకులు శ్రీనివాస్, వెంకటేష్, శ్రీకాంత్, వరలక్ష్మి, సౌజన్య, మమత, శంకర్, నరేష్, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

దాతల సహకారం మరువలేనిది

చేవెళ్ల: మున్సిపాలిటీ కేంద్రంలోని హనుమాన్ దేవాలయ ప్రాంగణంలో భక్తుల సౌకర్యార్థం రేకులతో షెడ్ నిర్మాణానికి ఆదివారం భూమి పూజ చేశారు. ఇందుకు జెడ్పీటీసీ మాజీ సభ్యురాలు మర్పల్లి మాలతికృష్ణారెడ్డి సహకరిస్తున్నారని మాజీ ఎంపీపీ బాల్‌రాజ్ తెలిపారు. ఈ సందర్భంగా గ్రామస్తులు, నాయకులు అభినందించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మున్సిపల్ అధ్యక్షుడు అనంత్‌రెడ్డి, నాయకులు పాండురంగారెడ్డి, లక్ష్మారెడ్డి, యాదగిరి, డాక్టర్ వైభవ్‌రెడ్డి, వితలయ్య, రాములు, విఠల్‌రెడ్డి, అనంత్‌రెడ్డి, జంగారెడ్డి, క్రిష్ణ, చంద్రశేఖర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

ఊరెళ్తున్నారా జాగ్రత్త

మొయినాబాద్ సీఐ పవన్‌కుమార్‌రెడ్డి



మొయినాబాద్‌రూరల్: దసరా సెలవుల్లో విద్యా సంస్థలకు సెలవులు ఉండడంతో పిల్లలను జాగ్రత్తగా చూసుకోవాలని మొయినాబాద్ సీఐ పవన్‌కుమార్‌రెడ్డి సూచించారు. ఆదివారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కురుస్తున్న వర్షాలకు చెరువులు, కుంటలు, వాగులు, ఉప్పొంగి ప్రవహిస్తున్నాయని తెలిపారు. నీటి వనరుల వద్ద వెళ్లకూడదని సూచించారు. దసరా పండుగ నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. గ్రామాలకు వెళ్తుంటే తమ ఇళ్లకు జాగ్రత్తగా తాళాలు వేసుకోవాలని తెలిపారు.

మర్యాదపూర్వక కలయిక

నాగోలు: బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రామచంద్రరావు అధ్యక్షతన, ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌతమ్, సీనియర్ నాయకులు గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి పర్యవేక్షణలో ఆదివారం కార్పొరేటర్లతో సమావేశం నిర్వహించారు. కొత్తపేట డివిజన్ కార్పొరేటర్ నాయకోటి పవన్ రాంచంద్రరావుకు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందజేశారు.

వేడెక్కిన రాజకీయం



ఫరూఖ్‌నగర్ మండల పరిషత్ కార్యాలయం

- గ్రామాల్లో మొదలైన హడావుడి
- ఓటర్ల మద్దతుకు ఆశావహుల పాట్లు
- స్థానిక ఎన్నికల్లో మహిళలకు 50 శాతం సీట్లు

షాద్‌నగర్: స్థానిక సంస్థలకు ఎన్నికల నగారా మోగనున్న వేళ పల్లెల్లో రాజకీయం వేడెక్కింది. ఆశావహులు టికెట్ల కోసం తమ ప్రయత్నాల్లో నిమగ్నమయ్యారు. జెడ్పీటీసీ, ఎంపీటీసీ, వార్డు సభ్యులు, సర్పంచులుగా నిలబడేందుకు యువత సైతం ఉవ్విళ్లూరుతోంది. నాయకులను, ప్రజలను ప్రసన్నం చేసుకునేందుకు విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారు. ఆత్మీయ పలకరింపులు, దావత్‌లు, అభివృద్ధి కార్యక్రమాల హామీలు, కుల సంఘాలతో భేటీలతో తీరక లేకుండా గడుపుతున్నారు.

ఔత్సాహికుల సందడి

స్థానిక ఎన్నికల ప్రకటన రానున్న తరుణంలో పల్లెల్లో ఔత్సాహితుల సందడి నెలకొంది. పోటీకి దిగే ఆలోచన ఉన్న వారు మద్దతు కూడగడుతున్నారు. సర్పంచి ఎన్నికలు పార్టీ రహితంగా నిర్వహిస్తారు. సర్పంచ్‌గా పోటీ చేయాలనే అభ్యర్థులు కుల సంఘాలను కలవడం ప్రారంభించారు. తమకు మద్దతు ఇవ్వాలని కోరుతున్నారు. ఇక ఎంపీటీసీ, జెడ్పీటీసీ అభ్యర్థులుగా బరిలోకి దిగాలనుకునే వారు రిజర్వేషన్లను తెలుసుకుంటున్నారు. ఈసారి పార్టీ నుంచి బీఫాం ఎలాగైనా దక్కించుకునేందుకు కసరత్తులు ప్రారంభించారు. రిజర్వేషన్లు అనుకూలించని వారు నిరుత్సాహంతో ఉండిపోతున్నారు.

గెలుపు గుర్రాల కోసం అన్వేషణ

ఈ ఎన్నికల్లో బీసీలకు 42 శాతం సీట్లను కేటాయిస్తూ ప్రభుత్వం జీఓ జారీ చేసింది. దీనికి అనుగుణంగానే అధికారులు ఇప్పటికే రిజర్వేషన్లను ఖరారు చేశారు. ముందుగా జెడ్పీటీసీ, ఎంపీటీసీ స్థానాలకు ఎన్నికలు నిర్వహించే అవకాశాలున్నాయి. ప్రధాన పార్టీలు క్షేత్రస్థాయి నుంచి సమావేశాలు ఏర్పాటు చేసుకోవాలని నిర్ణయించుకున్నాయి. జెడ్పీటీసీ, ఎంపీటీసీల స్థానాల ఎన్నికలు పార్టీ ప్రతిపాదికన నిర్వహిస్తారు. అభ్యర్థులు పార్టీ బీఫాంపై పోటీ చేసి విజయం సాధించాల్సి ఉంటుంది. దీంతో ఆయా పార్టీలు గెలుపు గుర్రాల కోసం అన్వేషణ మొదలు పెట్టాయి.

రొటేషన్ పద్ధతి

బీసీలకు 42 శాతం రిజర్వేషన్‌కు సంబంధించిన జీఓను ప్రభుత్వం జారీ చేసింది. ఈ మార్పుతో గత ఎన్నికల సమయంలో వర్తింపజేసినట్లు కాకుండా రొటేషన్ పద్ధతిని పాటించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఎస్సీ, ఎస్టీలకు సంబంధించిన 2011 జనాభా లెక్కల ప్రకారం, బీసీలకు కుల సర్వే ప్రకారం రిజర్వ్ చేశారు. దీంతో పాటుగా మహిళలకు, ఎస్సీ, ఎస్టీ, బీసీ కేటగిరీలో 50 శాతం రిజర్వేషన్ కల్పించారు.

కేటాయింపు ఇలా..

షాద్‌నగర్ నియోజకవర్గంలో ఆరు మండలాలున్నాయి. జెడ్పీటీసీ స్థానాలకు కొత్తూరు ఎస్టీ జనరల్, ఫరూఖ్‌నగర్ ఎస్టీ మహిళ, కేశంపేట బీసీ మహిళ, కొందుర్గు బీసీ జనరల్, చౌదరిగూడ జనరల్, నందిగామ జనరల్ స్థానాలు రిజర్వు అయ్యాయి. అదేవిధంగా ఎంపీపీ స్థానాలు కొత్తూరు ఎస్టీ మహిళ, ఫరూఖ్‌నగర్ ఎస్టీ జనరల్, కొందుర్గు బీసీ జనరల్, కేశంపేట బీసీ మహిళ, నందిగామ జనరల్, చౌదరిగూడ బీసీ జనరల్‌కు కేటాయించారు.

జిల్లేడ్‌చౌదరిగూడ రిజర్వేషన్లు

కొందుర్గు: జిల్లేడ్ చౌదరిగూడ మండలం ఎంపీపీ బీసీ జనరల్, జెడ్పీటీసీ జనరల్‌కు రిజర్వ్ అయిన ట్లు తెలిసింది. 9 ఎంపీటీసీ స్థానాలకు సంబంధించి ఎదిర ఎస్టీ జనరల్, గుంజల్‌పహాడ్ ఎస్సీ జన రల్, ఇంద్రానగర్ ఎస్సీ మహిళ, తూంపల్లి, పెద్ద ల్కిచర్ల బీసీ జనరల్, జిల్లేడ్, పద్మారం బీసీ మహిళ, చేగిరెడ్డి ఘనాపూర్ జనరల్, వీరన్నపేట జనరల్ మహిళకు రిజర్వ్ అయినట్లు సమాచారం.

సర్పంచ్‌ల జాబితా

మండలంలోని 24 గ్రామపంచాయతీలకు సంబంధించి ధర్‌మ్యతండా, కాస్లాబాద్ ఎస్టీ జనరల్, చింతకుంట తండా ఎస్టీ మహిళ, గుర్రంపల్లి, గుంజల్‌పహాడ్ ఎస్సీ జనరల్, వనంపల్లి, పెద్దఎల్కిచర్ల ఎస్సీ మహిళ, చేగిరెడ్డి ఘనాపూర్, ముష్టిపల్లి, పద్మారం, ఎల్కగూడ, రావిర్యాల బీసీ జనరల్, ఎదిర, ఇంద్రానగర్, జిల్లేడ్, తుమ్మలపల్లి బీసీ మహిళ, జాకారం, లచ్చంపేట, పీర్జాపూర్, తూంపల్లి జనరల్, చౌదరిగూడ, గాలిగూడ, వాచ్యాతండా(మల్కపహాడ్), వీరన్నపేట జనరల్ మహిళకు రిజర్వ్ అయినట్లు తెలిసింది.

కార్యకర్తలు కష్టపడి పని చేయాలి



కార్యక్రమంలో భీంభరత్, రమాకాంత్‌చారి తదితరులు

శంకర్‌పల్లి: రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కార్యకర్తలు కష్టపడి పని చేసి, పార్టీ గెలుపునకు కృషి చేయాలని కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల నియోజకవర్గ ఇన్‌చార్జి పామెన భీంభరత్ సూచించారు. ఆదివారం శంకర్‌పల్లి చౌరస్తాలో అఖిల భారత కాంగ్రెస్ సేవాదళ్ ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన, సేవాదళ్ జిల్లా అధ్యక్షుడు రమాకాంత్ చారీతో కలిసి పాల్గొన్నారు. అనంతరం జాతీయ జెండాని ఎగురవేశారు. ఈ సందర్భంగా భీం భరత్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ పిలుపు మేరకు సేవాదళ్ ఆధ్వర్యంలో ప్రతి నెల చివరి ఆదివారం జాతీయ జెండాని ఎగురువేస్తున్నామని స్పష్టం చేశారు. కష్ట పడి పనిచేసే వారికి పార్టీలో సముచిత స్థానం ఉంటుందని, ఎవరూ అధైర్యపడొద్దని సూచించారు. కార్యక్రమంలో నాయకులు ఉదయ్, మోహన్‌రెడ్డి, సురేందర్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, శ్రీనాథ్‌గౌడ్, మైసయ్య, ఇంద్రారెడ్డి, ప్రశాంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



షాద్‌నగర్: ఎలికట్ట దేవాలయంలో పల్లకీ సేవలో భక్తులు

వైభవంగా రథోత్సవం



చేవెళ్ల: రథోత్సవంలో భక్తులు

చేవెళ్ల: దేవీ నవరాత్రి ఉత్సవాలను మండలంలో ఘనంగా నిర్వహిస్తున్నారు. శ్రీబాలాజీ లక్ష్మీవెంకటేశ్వరస్వామి ఆలయంలో ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలో రాత్రి స్వామివారిని రథోత్సవంపై స్వామివారిని ఊరేగించారు. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకుంటున్నారు. ఆలయ పూజారులు వామానాచార్యులు, కన్న, శ్రీపాదు, వాసుదేవాచార్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

పల్లకీ సేవ

షాద్‌నగర్: దేవీ నవరాత్రి ఉత్సవాలు షాద్‌నగర్‌లో వైభవంగా కొనసాగుతున్నాయి. పట్టణంలోని శ్రీ వేంకటేశ్వరస్వామి దేవాలయంలో, శ్రీ కన్యకా పరమేశ్వరీ దేవాలయం, ఎలికట్ట భవానీ మాత దేవాలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఎలికట్టలో నిర్వహించిన ఉత్సవాల్లో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పాలమూరు విష్ణువర్ధన్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

కొనసాగుతున్న పూజలు



పెద్దమంగళారంలో పూజలు చేస్తున్న గ్రామస్తులు

మొయినాబాద్: దేవీ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా దుర్గామాతకు ఘనంగా పూజలు నిర్వహిస్తున్నారు. మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని పెద్దమంగళారంలో ప్రతిష్ఠించిన దుర్గామాతకు ఆదివారం భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. ఈ సందర్భంగా సుభాష్ యూత్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో నాయకులు హన్మంత్‌యాదవ్, శ్రీధర్‌గౌడ్, మహరాజ్‌గౌడ్, శ్రీనివాస్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

డిప్యూటీ కలెక్టర్‌గా అనూషారెడ్డి

బడంగ్‌పేట్: ఆర్‌ఐగా విధులు నిర్వహిస్తున్న అనూషారెడ్డి గ్రూప్‌–1లో ర్యాంక్ సాధించి, సూర్యాపేట జిల్లా డిప్యూటీ కలెక్టర్‌గా నియామకం అయ్యారు. ఈ సందర్భంగా ఆదివారం ఏఐసీసీ కోఆర్డినేటర్ బోయపల్లి రాఘువేందర్‌రెడ్డి.. హయత్‌నగర్‌లోని ఆమె నివాసంలో కలిసి, సన్మానించి అభినందనలు తెలిపారు.

అన్న'దాత'కు సన్మానం



కృష్ణారెడ్డికి జ్ఞాపిక అందజేస్తున్న కమిటీ సభ్యులు

మహేశ్వరం: మామిడిపల్లి బాలాజీ వేంకటేశ్వర స్వామి ఆలయ బ్రహ్మోత్సవాల సందర్భంగా వారం రోజులు భక్తులకు అన్నదానం చేసిన వైష్ణోయ్ గ్రూప్ డైరెక్టర్ ఎడ్ల కృష్ణారెడ్డిని ఆదివారం ఆలయ కమిటీ ఘనంగా సన్మానించింది. పండిత ఆశీర్వచనం చేసింది. కమిటీ చైర్మన్ క్లీం నరేష్ గౌడ్, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు లాల్ సతీష్ గౌడ్ తదితరులు దాతకు.. స్వామి వారి జ్ఞాపికను అందజేశారు. కార్యక్రమంలో మాజీ చైర్మన్ బండారి గోపాల్ యాదవ్, గుర్జని గణేశ్ గౌడ్ పాల్గొన్నారు.



నందిగామ: ఈదులపల్లిలో అలుగు పారుతున్న నల్లచెరువు



మొయినాబాద్‌రూరల్: జలకళను సంతరించుకున్న నక్కలపల్లి కుంట

వర్షాలకు నిండి.. అలుగు పారి

ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలకు జల వనరులు నిండుకున్నాయి. ఆదివారం నందిగామ మండలంలోని ఈదులపల్లిలోని నల్ల చెరువు, నందిగామలోని అంబాపురం చెరువు, నర్సప్పగూడలోని అక్కమ్మ చెరువులు పూర్తిగా నిండి అలుగులు పారుతున్నాయి. మొయినాబాద్ మండలం అమ్డాపూర్ సమీపంలోని పటేల్ కుంట నీటితో కళకళలాడుతోంది. కుంటలు నిండుకుండలా మారడంతో ఆయా గ్రామాల రైతులు, ప్రజలు సందర్శించి ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

– నందిగామ/మొయినాబాద్‌రూరల్

ప్రజా సంక్షేమమే ధ్యేయం

ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



తరగతి గదుల నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే శంకర్

నందిగామ: ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. మండల కేంద్రమైన నందిగామలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో అదనపు తరగతి గదుల నిర్మాణం, పారిశ్రామిక వాడలో పాత జాతీయ రహదారిపై ఏర్పాటు చేయనున్న సెంట్రల్ లైటింగ్ పనులకు ఎమ్మెల్యే శంకర్ ఆదివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజా సంక్షేమంపై ప్రత్యేక దృష్టి సారించిందని చెప్పారు. గ్రామాలను సైతం అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్నామని, ఇప్పటికే సీసీ రోడ్లు, అంతర్గత మురుగు కాల్వల నిర్మాణం, అంగన్‌వాడీ భవనాలు, పాఠశాలలో అదనపు తరగతి గదులు, బీటీ రోడ్లు తదితర పనులను చేపట్టినట్లు వివరించారు. రూ.5 కోట్ల వ్యయంతో కొత్తూరు నుంచి షాద్‌నగర్ వరకు సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. రూ.2 కోట్ల 20 లక్షల వ్యయంతో నందిగామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10 అదనపు తరగతి గదులు, టాయిలెట్ల బ్లాక్‌ల నిర్మాణానికి శంకుస్థాపన చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ శివశంకర్‌గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నర్సింహయాదవ్, నాయకులు చంద్రపాల్‌రెడ్డి, కృష్ణ, కుమార్‌గౌడ్, కృష్ణ, నర్సింహ, వెంకట్‌రెడ్డి, శ్రీశైలం, బుచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

నేరాల నియంత్రణకు సహకరించాలి



మాట్లాడుతున్న సీఐ నరసయ్య

కొత్తూరు: నేరాల నియంత్రణకు ప్రజలు, యువకులు సహకరించాలని కొత్తూరు సీఐ నరసయ్య కోరారు. మండలంలోని కొడిచర్ల గ్రామంలో ఆయన ఆదివారం స్థానికులతో మాట్లాడారు. గ్రామాల్లో అనుమానాస్పదంగా ఎవరైన కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం చేరవేయాలన్నారు. అంతేకాకుండా అసాంఘిక కార్యకలాపాలను గుర్తించిన సమాచారం ఇవ్వాలన్నారు. ముఖ్యంగా గంజాయి, ఇతర డ్రగ్స్ నియంత్రణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. నిషేధిత మత్తుపదార్థాలను విక్రయించడం నేరమని వివరించారు. అనంతరం కొత్తగా బాధ్యతలు చేపట్టిన సీఐను నాయకులు శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో ఎస్‌ఐ గోపాలకృష్ణ, నాయకులు రవీందర్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, యాదయ్య, నర్సింహ, జంగయ్య, నవీన్, శ్రీకాంత్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

భగత్‌సింగ్ త్యాగం మరువలేనిది



చేవెళ్ల: భగత్‌సింగ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న నాయకులు

చేవెళ్ల: భగత్‌సింగ్ ధైర్యం, త్యాగం దేశభక్తికి ప్రతీక అని బీజేపీ మున్సిపల్ అధ్యక్షుడు అనంత్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో భగత్‌సింగ్ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. యువకుడి ఉన్నప్పుడే విప్లవ భావాలు పెంచుకొని దేశ స్వాతంత్య్ర కోసం ప్రాణత్యాగం చేసిన గొప్ప యోధుడు భగత్‌సింగ్ అని కొనియాడారు. కార్యక్రమంలో బీజేపీ మండల మాజీ అధ్యక్షుడు పాండుంగారెడ్డి, నాయకులు డాక్టర్ వైభవ్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, శ్రీనివాస్, అభి, భగత్‌సింగ్‌కాలనీ యువకులు పాల్గొన్నారు.

జయంతిని అధికారికంగా నిర్వహించాలి



మొయినాబాద్: భగత్‌సింగ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు

మొయినాబాద్: దేశ విముక్తి, స్వేచ్ఛ స్వాతంత్రం కోసం 23 ఏళ్లకే ప్రాణాలర్పించిన భగత్ సింగ్ పోరాట స్ఫూర్తితో యువత ముందుకు వెళ్లాలని ఎస్‌ఎఫ్‌ఐ డివిజన్ సహాయ కార్యదర్శి చరణ్‌గౌడ్ అన్నారు. భగత్ సింగ్ జయంతి సందర్భంగా ఆదివారం మొయినాబాద్ మున్సిపల్ కేంద్రంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భగత్‌సింగ్ జయంతి, వర్ధంతిని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఐ డివిజన్ ఉపాధ్యక్షుడు యశ్వంత్ నాయకులు చందు, విష్ణుగుప్తా, ఇర్ఫాన్, ప్రశాంత్, అంకుష్ తదితరులు ఉన్నారు.

దివ్యాంగులను ప్రభుత్వం ఆదుకోవాలి

చంపాపేట: కండరాల క్షీణత వ్యాధితో మంచానికే పరిమితమై ఇతరులపై ఆధారపడుతున్న వికలాంగులకు ఇతర రాష్ట్రాల్లో తరహా రూ. 15 వేలు పింఛన్ అందించేలా రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని హైకోర్టు నాయయవాది రాపోలు భాస్కరరావు డిమాండ్ చేశారు. ఆదివారం మస్క్యులర్ డిస్ట్రోఫీ అవగాహన దినోత్సవం సందర్భంగా చంపాపేట డివిజన్ మారుతీనగర్ కాలనీ సంక్షేమ సంఘం భవనంలో కండరాల క్షీణత బాధితుల అసోసియేషన్ (టీఎండీఏ) రాష్ట్ర అధ్యక్షుడు ఆలూరి వెంకటరెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. కండరాలు, నరాల క్షీణత వ్యాధితో బాధపడేవారికి శరీరానికి అవసరమైన శక్తిని తగ్గిస్తుందని దీంతో రోగుల నడక, శ్వాస, దైనందిన పనుల్లో తీవ్ర ఇబ్బందులను ఎదుర్కోవటంతో ఇతరులపై ఆధార పడాల్సిన వస్తుందన్నారు. పెరుగుతున్న నిత్యావసర వస్తువులు, మెడికల్ ఖర్చులను దృష్టిలో ఉంచుకుని అర్హత గల దివ్యాంగుడికి రూ.6 వేల పింఛాన్ పెంచాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో అందె రాంబాబు, వినోద్ కుమార్, శివకుమార్, సతీష్‌చంద్ర, రమేష్‌యాదవ్ పాల్గొన్నారు.

కష్టపడి.. కలను అందుకొని

షాద్‌నగర్ యువతికి డిప్యూటీ కలెక్టర్ కొలువు



తల్లిదండ్రులతో అనుమిత్ర

షాద్‌నగర్: పట్టువదలకుండా చదివింది.. తల్లిదండ్రుల కలలను నెరవేరుస్తూ.. అనుకున్న లక్ష్యాన్ని సాధించింది. తాజాగా వెలువడిన గ్రూప్‌–1 పరీక్ష ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచింది. ఆమెనే షాద్‌నగర్ పట్టణానికి చెందిన అనుమిత్ర. ఆమె పట్టణానికి చెందిన న్యాయవాది అందరి అంజయ్య, భాగ్యమ్మల కూతురు. ఇటీవల ప్రకటించిన గ్రూప్‌–1 ఫలితాల్లో ఆమె ప్రతిభ చాటింది. డిప్యూటీ కలెక్టర్ ఉద్యోగం సాధించింది. శనివారం రాత్రి సీఎం రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా నియామక పత్రం అందుకున్నారు. ఆమె తల్లి భాగ్యమ్మ పట్టణంలోని పద్మావతికాలనీలో ఉన్న ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎంగా పని చేస్తుంది. వీరికి ఇద్దరు సంతానం.

పట్టువదలకుండా..

అనుమిత్ర ప్రాథమిక విద్యభ్యాసాన్ని స్థానికంగా ప్రైవేట్ పాఠశాలలో కొనసాగించింది. అనంతరం హైదరాబాద్‌లోని మదీనగూడలో ఓ ఐఏఎస్ అకాడమీలో ఇంటర్ ఎంఈసీ, అనంతరం అదే కళాశాలో డిగ్రీ హెచ్‌పీజీ చదివారు. అనంతరం సివిల్‌లో శిక్షణ పొందారు. రెండుసార్లు సివిల్స్ పరీక్షలు రాసి ఇంటర్వ్యూ వరకు వెళ్లిన ఆమెకు నిరాశ ఎదురైంది. ప్రభుత్వ ఉద్యోగం సాధించాలనే లక్ష్యంతో గ్రూప్‌–1 పరీక్షలను రాసి మంచి ఫలితాలు సాధించారు. ప్రభుత్వం ఆమెకు మహబూబ్‌నగర్ డిప్యూటీ కలెక్టర్‌గా పోస్టింగ్ ఇచ్చింది. తల్లిదండ్రుల ప్రోత్సాహం మరువలేనిదని, విధి నిర్వహణలో అన్ని సమస్యలను పరిష్కరిస్తానని అనుమిత్ర పేర్కొన్నారు.